# రైతుల నోట్లో మట్టికొట్టింది కాంగ్రెస్సే

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- తలకొండపల్లి, కడ్తాల్ మండలాల్లో హోరెత్తిన గులాబీ శ్రేణుల ప్రచారం



కడ్తాల్ : తలకొండపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



ఆమనగల్లు ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు

కడ్తాల్/ఆమనగల్లు, నవంబర్ 28: కాంగ్రెస్ నాయకులు రైతుబంధుని ఆపి రైతుల నోట్లో మట్టి కొట్టారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారానికి మంగళవారం చివరిరోజు కావడంతో తలకొండపల్లి, కడ్తాల్, ఆమనగల్లు మండలాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారాన్ని హోరెత్తించాయి. తలకొండపల్లి,గట్టిప్పులపల్లి, వెల్జాల్, కడ్తాల్ మండలంలోని మర్రిపల్లిలో బీఆర్ఎస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొని మాట్లాడారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికే తన జీవితం అంకితమన్నారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాలు ఆనందంగా ఉన్నాయన్నారు. పేదలను ఆదుకోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందించిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను నెరవేరుస్తామని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి పథకంతో ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల్, కడ్తాల్ మండలాలకు సాగునీరందిస్తామన్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మితే కరెంట్ కష్టాలు తప్పవని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. ఎన్నికలయ్యాక వెల్జాల్, గట్టిప్పలపల్లి, రఘుపతిపేట్ గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

### కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే..

కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవని, ప్రజలు ఆలోచించి ఓటేయాలని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు. తలకొండపల్లి మండలంలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆయన పాల్గొన్ని మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను, బీజేపీ మాయమాటలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. జైపాల్‌యాదవ్‌ని ప్రజలు ఆదరించి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మలాశ్రీశైలం, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు శంకర్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, మాజీ జెడ్పీటీసీ నర్సింహ, సర్పంచులు లలిత, జయమ్మ, చంద్రయ్య, లక్ష్మణ్‌నాయక్, ఎంపీటీసీలు రఘు, నాయకులు శ్రీశైలం, చంద్రశేఖర్‌రెడ్డి, దశరథ్‌నాయక్, వెంకటయ్య, శేఖర్‌యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి

వెల్దండ/ కడ్తాల్, నవంబర్ 28: మండల పరిధిలోని చెర్కూర్ గ్రామ మాజీ సర్పంచ్, వెల్దండ మండల వైస్ ఎంపీపీ భర్త గోపాల్‌నాయక్ సొంత గూటికి చేరుకున్నారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు విధేయుడుగా ఉన్న గోపాల్‌నాయక్ ఇటీవల కొన్ని కారణాల వల్ల కాంగ్రెస్‌లో చేరారు. అక్కడ ఉండలేక తిరిగి బీఆర్ఎస్ గూటికి వచ్చారు. దీంతో మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీవాస్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా, పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. తెలంగాణ ప్రజలంతా సీఎం కేసీఆర్ వైపే ఉన్నారని, బీఆర్ఎస్‌కు 100 సీట్లు ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. 70ఏళ్లల్లో చేయలేని వారు ఇప్పుడు చేస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, నాయకులు చొక్కన్నపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, నాగులునాయక్, మధుసూదన్‌రెడ్డి, రాజు ఉన్నారు.



గోళి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న చెర్కూర్ మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్

### సబ్బండ వర్గాలకు మేలు

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నివర్గాల వారికి మేలు జరిగిందని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మంగళవారం కడ్తాల్ మండల పరిధిలోని గోవిందాయిపల్లి తండా ఉప సర్పంచ్ శిరీషాసంతోష్‌నాయక్ ఆధ్వర్యంలో.. శంకర్‌నాయక్, దేశ్యానాయక్, నర్సింగ్‌నాయక్, ఛత్రు, మాధుల్, శ్రీను, ఆంజనేయులు, రామరావు, హన్మానాయక్, కల్యాణ్, రూపాల్, జాంజు, లక్ష్మణ్, నైందు, లక్యా, తార్యానాయక్, దేనానాయక్‌తో పాటు మరో 50మంది కాంగ్రెస్, బీజేపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు జెడ్పీటీసీ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమని వివిధ పార్టీలకు చెందిన బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి, సీఎం కేసీఆర్ గిరిజనులకు పరిపాలించే అధికారం కల్పించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి తండాకి బీటీ రోడ్డు, కాలనీలో సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, వీధిలైట్లు, మంచినీటి వసతి కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్, వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ ఛత్రునాయక్, పీఏసీసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు పాల్గొన్నారు.



కడ్తాల్ : బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్, ఉప సర్పంచ్ శిరీషాసంతోష్‌నాయక్

# ముగిసిన ప్రచార పర్వం

- ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- కల్వకుర్తి రిటర్నింగ్ అధికారి శ్రీను

కల్వకుర్తి రూరల్, నవంబర్ 28: ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి రిటర్నింగ్ అధికారి శ్రీను కోరారు. మంగళవారం ఆయన స్థానిక కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో మొత్తంగా 262 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, దివ్యాంగులకు వీల్‌చైర్, టెంట్, తాగునీరు వంటి వసతులు కల్పించామని పేర్కొన్నారు. అలాగే 80 సమస్యాత్మక కేంద్రాలు గుర్తించామన్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,41,762 మంది ఓటర్లు ఉండగా, వారిలో 1,22,762 మంది పురుషులు, 1,19,062 మంది మహిళలు, 7 మంది ఇతరులు ఉన్నారని, ఓటు వేయడానికి వెళ్లేవారు పోలింగ్ స్లిప్‌తో పాటుగా ఏదేని గుర్తింపు కార్డుతో వెళ్లాలని కోరారు. 30న గురువారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఓటు వేయవచ్చని, ప్రతి 2 గంటలకు ఒకసారి ఓటింగ్ శాతాన్ని వెల్లడిస్తామన్నారు. 158 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ 67 పోలింగ్ కేంద్రాల్లో ఔట్ సైడ్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు, వీవీప్యాట్‌లతోపాటు అదనంగా ఈవీఎంను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం 5గంటల తర్వాత అభ్యర్థులు ఎవరూ ప్రచారం నిర్వహించవద్దని అంతటా 144 సెక్షన్ అమలులో ఉంటుందని వివరించారు. బుధవారం కల్వకుర్తిలోని సీబీఎం కళాశాలలో ఎన్నికల సిబ్బంది సామగ్రి అందించనున్నట్లు ఆర్వో తెలిపారు. కార్యక్రమంలో సీఐ ఆంజనేయులు, ఎలక్షన్‌డీటీ అనిత ఉన్నారు.

## కాంగ్రెస్‌వి అబద్ధాల గ్యారెంటీలు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు పోలె అశోక్

వెల్దండ, నవంబర్ 28: కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అబద్ధాల గ్యారెంటీలే అని, కాంగ్రెస్‌ను ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని జైపాల్‌యాదవ్ యువసేన మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలె అశోక్, బీఆర్ఎస్ మండల నాయకులు బచ్చన్నగౌడ్, పోలె అంజయ్య అన్నారు. మంగళవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రలోభాలకు గురి చేసి కండువాలు కప్పుతున్నారని, బీఆర్ఎస్ సైనికులు మీ ప్రలోభాలకు లొంగరని హెచ్చరించారు. మీ పార్టీలో ఎవరు సీఎం పర్సనో తెలియక తికమకలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, 6 గ్యారెంటీలు ఎవరిస్తారని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు కొమ్మగోని తిర్పతయ్యగౌడ్, కొమ్ము శ్రీకాంత్, పోలె తిర్పతయ్య, రమేశ్ తదితరులు ఉన్నారు.

## యూత్‌వింగ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



జెండాఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న రాష్ట్రనాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

ఊర్కొండ, నవంబర్ 28: యూత్ వింగ్ ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బైక్‌ర్యాలీ నిర్యహించారు. వింగ్ మండల అధ్యక్షుడు కదిరెశేఖర్ యాదవ్, ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా మండల కేంద్రం నుంచి జడ్చర్లకు బైక్‌ర్యాలీ చేపట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా కరాటే, కబడ్డీ అధ్యక్షుడు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి జెండాఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ 30జరిగే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సుమారు 300 బైకులపై ర్యాలీ నిర్వహించారు.

## బీఆర్ఎస్ అభ్యర్థినే గెలిపిద్దాం

వెల్దండ నవంబర్ 28: బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని వెల్దండ సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, జీఎస్ఆర్ యుసేన నాయకులు గణేశ్, కుప్పగండ్ల మాజీ ఎంపీటీసీ అనసూజ, బీఆర్ఎస్ నాయకురాలు మక్తాల స్వాతి అన్నారు. రాఘాయిపల్లిలో నాగులునాయక్,గణేశ్ కార్యకర్తలతో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కుప్పగండ్లలో మాజీ ఎంపీటీసీ అనసూజ, స్వాతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతు నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పొలాల వద్ద రైతులు, కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. .



## భక్తిశ్రద్ధలతో మైసమ్మ జాతర

కడ్తాల్, నవంబర్ 28: మైసిగండి మైసమ్మతల్లి జాతర భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రెండో రోజు అమ్మవారికి అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ శిరోలీ, ఈవో స్నేహలత, ఆలయ నిర్వాహకులు భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, యాదగిరిస్వామి, చంద్రయ్య, దేవేందర్, కృష్ణ, వెంకటేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.